# మూడోసారి మీ ఆశీర్వాదం కోసం వచ్చిన..

- **మీ మద్దతుతోనే రెండు సార్లు అసెంబ్లీలో అడుగు పెట్టిన..**
- **విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



జయనగర్ కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న విప్ గాంధీ

మియాపూర్, నవంబర్ 7 : నియోజకవర్గ ప్రజల అండదండలతోనే రెండు దఫాలుగా అసెంబ్లీలో అడుగు పెట్టానని, వారి ఆదరాభిమానాలను గుండెల్లో దాచుకుంటానని విప్ అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ప్రజల కోసం పని చేసిన తాను మరో మారు వారి సంపూర్ణ ఆశీర్వాదం కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయనగర్ కాలనీ ప్రజలతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, నార్నె శ్రీనివాస్‌రావులతో కలిసి విప్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులంతా విప్ గాంధీకే తమ సంపూర్ణ మద్దతంటూ ముక్త కంఠంతో నినదించారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రతినిధిగా తన బాధ్యతలను మనఃసాక్షితో నిర్వర్తించినట్లు కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరినీ సమానంగా ఆదరించి తోడ్పాటును అందించినట్లు తెలిపారు. రూ.9 వేల కోట్లను వెచ్చించి విస్తృత స్థాయిలో మౌలిక వసతులను కల్పించానన్నారు. 50 ఏండ్లుగా చూడని పురోగతిని పదేండ్ల కాలంలో చూపానని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ మద్దతుతో ఇదంతా సాధ్యమైందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజల దరికి చేర్చటంతో ఎంతో పారదర్శకంగా పని చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కాలనీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

**మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే**

కొండాపూర్, నవంబర్ 7 : రెడ్డి సంక్షేమానికి, అభివృద్ధిలో ప్రత్యేక తోడ్పాటునందిస్తున్న బీఆర్ఎస్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని శేరిలింగంపల్లి రెడ్డి సంక్షేమ సంఘం మంగళవారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. చందానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ సంక్షేమం, అభివృద్ధిలకు పూర్తి సహకారాన్ని అందిస్తున్న అరెకపూడి గాంధీని అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. సంక్షేమ సంఘం మద్దతు ఇతర పార్టీలకు ప్రకటించిందంటూ ఒకరిద్దరూ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. తమ సంక్షేమానికి, అభివృద్ధికి తోడ్పడే వారికే అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం కో ప్రెసిడెంట్ పీ సంజీవ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీ రామ చంద్రారెడ్డి, జనరల్ సెక్రటరీలు తాడూరు గోవర్ధన్‌రెడ్డి, గంగిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు రంగారెడ్డి, మోహన్‌రెడ్డి, ట్రెజరర్ దుగ్గి రవీంద్రరెడ్డి, అసోసియేషన్ సభ్యులు రఘుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి, దామోదర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**యువత చూపు బీఆర్ఎస్ వైపు**

కొండాపూర్, నవంబర్ 7 : యువత బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్నారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌లోని ఇందిరానగర్, వేముకుంటలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, యువత భారీ సంఖ్యలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ రఘుపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, నాయకులు రాజు యాదవ్, ఉరిటి వెంకట్రావ్, ప్రవీణ్, చంద్రశేఖర్ ప్రసాద్, గురు చరణ్ దూబే, అక్బర్‌ఖాన్, రవీందర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, యూసఫ్, అంజద్ పాషా, సందీప్, పద్మారావులతో పాటు పార్టీలో చేరిన వారు విజయ్, జగదీశ్, సాయి కృష్ణ, ప్రసాద్, ప్రణీత్, దుర్గ, సంజీవ్, తదితరులున్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన నేతలతో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులరెడ్డి



బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతు తెలుపుతున్న శేరిలింగంపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు

# పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

శేరిలింగంపల్లి, నవంబర్ 7: కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్నంరాజు ముదిరాజ్, నీరుడి గణేశ్ ముదిరాజ్, రాగం జంగయ్య యాదవ్, సతీష్, దారుగుపల్లి నరేశ్, శంకరి రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి

**బీఆర్ఎస్‌తోనే సుస్థిర పాలన సాధ్యం**

కొండాపూర్, నవంబర్ 7 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే సుస్థిర పాలన సాధ్యమన్నారు. ప్రచారంలో అన్ని వర్గాల ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీ, అభ్యర్థి అరెకపూడి గాంధీకి పూర్తి మద్దతును తెలపడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతాయని ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారన్నారు. ఢిల్లీ నుంచి వచ్చే నాయకులతో పాలన గాడి తప్పుతుందని, రాష్ట్ర అభివృద్ధి సైతం కుంటుపడుతుందన్న విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్యారాచూట్ నాయకుల మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నరేందర్, వెంకటేశ్, అవినాశ్ రెడ్డి, వీరేశం, ప్రభుకుమార్, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

## నేడు విప్ గాంధీ నామినేషన్ దాఖలు

మియాపూర్, నవంబర్ 7 : శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ అరెకపూడి గాంధీ బుధవారం తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. ఈ మేరకు ఉదయం 7 గంటలకు వివేకానందనగర్ డివిజన్‌లోని తన నివాసం వద్ద నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులతో ర్యాలీగా తరలి వెళ్లనున్నారు. దారిలో వివేకానందనగర్‌లోని వేంకటేశ్వర ఆలయంతో పాటు, తుల్జా భవానీ, గంగారంలోని హనుమాన్ దేవాలయంలో విప్ గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆర్‌వో కార్యాలయంలో తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొనాలని, ద్విచక్ర వాహనంపై వచ్చే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని విప్ గాంధీ కోరారు.

## ఇంటి నుంచే ఓటు.. దరఖాస్తుకు నేడే ఆఖరు

మియాపూర్, నవంబర్ 7 : ఈ నెల 30 వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శర వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ మొదలయింది. మరో రెండు రోజులలో నామినేషన్ల సమర్పణకు గడువు సైతం ముగియనున్నది. అయితే ఈ సారి ఎన్నికలలో వృద్ధులకు, వికలాంగులకు, కొవిడ్ తీవ్ర ప్రభావానికి గురైన వారికి తొలి సారిగా ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. కాగా ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు ఆసక్తి కలిగిన 80 ఏండ్ల పై బడిన వృద్ధులు విధిగా ఫాం 12 డీని బీఎల్‌వోకు సమర్పించాల్సి ఉన్నది. ఈ దరఖాస్తు ప్రక్రియకు బుధవారం తుది గడువు. పోస్టల్ బ్యాలెట్ తరహాలో పోలింగ్‌కు రెండు మూడు రోజుల ముందు గానే వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దే పోలింగ్ ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందాలు చేపట్టనున్నాయి. ఆసక్తి లేని ఎడల నేరుగా పోలింగ్ కేంద్రానికే వచ్చి ఓటు వేయవచ్చు.

## మెడికవర్‌లో యువతికి బోదకాలు చికిత్స

కొండాపూర్, నవంబర్ 7 : బోదకాలు సమస్యతో బాధపడుతున్న యువతి కాలు నుంచి హైటెక్‌సిటీ మెడికవర్ దవాఖాన వైద్య బృందం 50 కిలోల కణజాలాన్ని తొలగించి మామూలు స్థితికి తీసుకువచ్చారు. శస్త్ర చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలను మంగళవారం దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సయ్యద్ మహ్మద్ అలీ అహ్మద్ తెలిపారు. సోమాలియాకు చెందిన 18 ఏండ్ల యువతి ఏడేండ్లుగా ఎడమ కాలు వాపుతో ఇబ్బందులు పడుతోంది. సాధారణ వాపుగానే భావించినా.. రోజులు గడిచేకొద్ది నడవడమే కష్టంగా మారింది. మూడేండ్లుగా మంచానికే పరిమితమయ్యింది. పలువురు వైద్యులను సంప్రదించగా.. ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో హైటెక్సిటీ మెడికవర్ దవాఖాన వైద్యులను సంప్రదించారు. యువతికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం.. బోదకాలు (లింఫెడెమా నాస్ట్రస్ వెరుకోసా)గా గుర్తించారు. వాచిపోయిన కాలును మామూలు స్థితికి తీసుకువచ్చేందుకు వాస్కులర్ విభాగం, ప్లాస్టిక్ సర్జరీ బృందం, అనస్థీషియా బృందాల వైద్యులు శ్రమించి శస్త్ర చికిత్స చేశారు. యువతి కాలు నుంచి 50 కిలోల కణజాలాన్ని తొలగించారు. ప్రస్తుతం ఆ యువతి మామూలు స్థితికి రావడంతో పాటు నడుస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ మధు వినయ్, డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ఉత్సవాలలో భాగంగా ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

కొండాపూర్, నవంబర్ 7 : చందానగర్‌లోని విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు మంగళవారం నిత్యోపాశనం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం నుంచే స్వామి వారికి ఉత్సవాన్తస్నపనం, దుష్ట గ్రహ నివారణార్థం శ్రీ మహా సుదర్శన హోమాలు నిర్వహించారు. అనంతరం హారతి, తీర్థ ప్రసాదములను అందజేశారు. వీటితో పాటుగా ప్రత్యేకంగా నిత్యోపాశనం, గరుడవాహన సేవ, సహస్ర దీపాలంకార సేవలను ఘనంగా నిర్వహించారు.

## ఉపాధి కల్పన లక్ష్యంగా ముందుకుసాగాలి

కొండాపూర్, నవంబర్ 7 : విద్యార్థులు స్వశక్తితో, విద్యాకాంక్షతో ఉన్నత విద్యనభ్యసించి, సమాజంలో ఉన్నత స్థాయితో పాటు ఉన్నత ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ముందుకు సాగాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ అన్నారు. మంగళవారం మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన అరోరా డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్నాతకోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డీ డాక్టర్ మంజుల అనగాని, పీ ప్రమోద్‌రెడ్డి, చాగంటి కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథం, కళాశాల సెక్రటరీ నిమ్మటూరి రమేష్‌బాబు, వైస్ చైర్మన్ నిమ్మటూరి అనుదీప్ అరోరా తదితరులు పాల్గొన్నారు.